నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023

NIZAMABAD

పేజీలు : 12
PAGES


మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు కేటీఆర్, వేముల, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ పాటిల్





సభకు తరలివచ్చిన ప్రజలు

అభివాదం చేస్తున్న కేటీఆర్

# కొడితే ప్రతిపక్షాల దిమ్మ తిరగాలె..

- కామారెడ్డికి కేసీఆర్ రాక చారిత్రాత్మకం
- కేసీఆర్ పోటీతో కాంగ్రెస్, బీజేపీకి డిపాజిట్లు గల్లంతు ఖాయం
- దేశంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి చరిత్ర సృష్టించాలె..
- కామారెడ్డి నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా చేస్తా.. ఆ బాధ్యత నేనే తీసుకుంటా..
- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కామారెడ్డి నుంచి** సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రం దృష్టంతా ఇక్కడే ఉంది.. దేశంలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చి కామారెడ్డి బిడ్డలు రికార్డు సృష్టించాలని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. కొడితే ప్రతిపక్షాలకు దిమ్మ తిరగాలె.. వారి డిపాజిట్లు గల్లంతు కావాలె. ఎంత మెజార్టీ ఇస్తే అంత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. శనివారం కామారెడ్డికి వచ్చిన ఆయన.. మంత్రి వేముల, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ పాటిల్‌తో కలిసి మినీ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. కేసీఆర్ సంక్షేమ పాలన గురించి వివరిస్తూనే, కాంగ్రెస్, బీజేపీ తీరును ఎండగట్టారు. సినిమా డైలాగ్‌లతో కార్యకర్తలను ఉత్సాహపరుస్తూనే, వారికి మార్గదర్శనం చేశారు. గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని సూచించారు.

– నిజామాబాద్, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/కామారెడ్డి

మధ్య పేజీల్లో

## మెజార్టీ ఎంత ఇస్తే.. అంత అభివృద్ధి

**దేశంలోనే** రికార్డు సృష్టించేందుకు కామారెడ్డి ముందుకు రావాలి. భారీ మెజారిటీ ఇవ్వండి. పని కూడా అంతే స్థాయిలో తీసుకోండి. మీరు ఎంత మెజారిటీ ఇస్తే అంత భారీగా నిధులిచ్చే బాధ్యత నాది. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా.. ఆ బాధ్యత నేనే తీసుకుంటా.. ప్రతి గ్రామ మేనిఫెస్టో తయారు చేసి, ఏం కావాల్నో నాకివ్వండి. వాటన్నింటినీ తీర్చే బాధ్యత నేను తీసుకుంటా.

- మంత్రి కేటీఆర్



ఇందల్వాయిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి

## అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు ఇస్తాం

- దేశంలోనే ఇలాంటి పథకం ఎక్కడా లేదు
- పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం
- చేతులు దులుపుకొనే పనులు చేయం : ఎమ్మెల్యే బాజిరెడ్డి
- ఇందల్వాయిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించిన బాజిరెడ్డి

-వివరాలు 3 లో..

## కుల సంఘాలకు సర్కారు చేయూత

- భవన నిర్మాణాలకు భారీగా నిధులు
- ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన అర్బన్ ఎమ్మెల్యే బిగాల
- నగరంలో అభివృద్ధి పనుల పరిశీలన

-వివరాలు 8 లో..



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



జీవన్‌రెడ్డికి తీర్మాన పత్రాలు అందజేస్తున్న పలు కుల సంఘాల సభ్యులు

## బీఆర్ఎస్‌కే జైకొడుతున్న జనం

- అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరికలు
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

-వివరాలు 8 లో..